పదవ తరగతి సంగ్రహణాత్మక మూల్యాంకనం జూన్ - 2021

సాంఘిక శాస్త్రం పేపరు I & II

మాదిరి ప్రశ్నాపత్రం - (5)

(తెలుగు మాధ్యమం)



సమయం: 3:00 గం॥ | గరిష్ఠ మార్కులు: 100.

నిబంధనలు:- 1) సమాధానములు రాయడానికి 3:00 గంటలు, అదనంగా ప్రశ్నాపత్రం చదవడానికి 15 ని॥ కేటాయించబడింది.
2) ప్రశ్నా పత్రంలో నాలుగు సెక్షన్స్ ఉన్నాయి.
3) సెక్షన్-IV లో అంతర్గత ఎంపిక ఉంటుంది.
4) అన్ని ప్రశ్నలకు సమాధానములు ప్రత్యేక బుక్‌లెట్‌లో రాయాలి.

## సెక్షన్-I

సూచనలు:-
1) ఈ సెక్షన్లో ఏదైనా ప్రశ్నకు ఒకటి కంటే ఎక్కువసార్లు సమాధానము రాస్తే మొదట రాసిన సమాధానం మాత్రమే పరిగణనలోకి తీసుకోబడుతుంది.
2) అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము. 12×1=12
3) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు

1. ఈ క్రింది వాటిలో ద్వీపకల్ప నది కానిది ఏది.
1) కృష్ణ 2) గోదావరి 3) తుంగభద్ర 4) రావి

2. హిమాలయ శ్రేణులు మూడు శ్రేణులుగా విభజించబడినవి.
1) హిమాద్రి 2) హిమాచల్ 3) ______ ?

3. ఈ క్రింది నివాస ప్రాంతాలను క్రింది స్థాయి నుండి పైకి అమర్చండి.
మహానగరం, ఆవాస ప్రాంతం, రెవెన్యూ గ్రామం, మెట్రోపాలిటన్ నగరం


4. ఈ క్రింది సమాచారం చదివి ఖాళీని పూరించుము.
1948 లో భారతదేశం పాకిస్థాన్‌తో కాశ్మీర్ విషయంలోను, 1962లో చైనాతో టిబెట్ విషయమై యుద్ధాలు చేసింది. ఈ యుద్ధాలకు భారతదేశం సన్నద్ధం కాకపోవడంతో ప్రాణనష్టం బాగా ఎక్కువగా జరిగింది. ......

ప్ర:- భారతదేశం చైనాతో యుద్ధానికి కారణం ______

5. ఈ క్రింది వాటిలో పర్యావరణ సంబంధం లేనిది.
1) నర్మదా బచావో ఆందోళన
2) చిప్కో ఉద్యమం
3) పౌరహక్కుల ఉద్యమం.

6. క్రింద ఇవ్వబడిన భారతదేశ పటం ఆధారంగా క్రింది ప్రశ్నకు సమాధానము వ్రాయుము.

ప్రశ్న:- తక్కువ బరువున్న పిల్లలు అధికంగా ఉన్న రాష్ట్రాన్ని గుర్తించండి.




7. డాంజింగ్ ఓడరేవు ఈ దేశంలో కలదు
1) బ్రిటన్ 2) నెదర్లాండ్స్ 3) పోలెండ్ 4) గ్రీన్‌లాండ్

8 ఈ క్రింది వాటిలో మొదటి ప్రపంచ యుద్ధంతో సంబంధం లేని దానిని గుర్తించండి.
1) రహస్య కూటములు 2) సామ్రాజ్య వాదం
3) దురహంకారపూరిత జాతీయతావాదం 4) USSR ఏర్పాటు

9 మొదటి జతలో సంబంధం ఆధారంగా రెండవ జతను గుర్తించండి.
అమెరికా : అధ్యక్ష పాలన
భారతదేశం : ?

10



ప్రశ్న:- చిత్రంలో ఉన్న వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొదటి కాంగ్రెసేతర ముఖ్యమంత్రి. అతని పేరేమిటి?

11 తప్పుగా ఉన్న జతను గుర్తించండి.
1) "సాధించు లేదా మరణించు" : మహాత్మాగాంధీ
2) గరీబీ హటావో : ఇందిరా గాంధీ
3) ఢిల్లీ చలో : జవహర్‌లాల్ నెహ్రూ
4) జై జవాన్- జై కిసాన్ : లాల్ బహదూర్ శాస్త్రి.

12 పట్టిక ఆధారంగా ఈ క్రింది ప్రశ్నకు జవాబు రాయండి.

| | |
|---|---|
| 1920 | నానాజాతి సమితి |
| 1945 | ఐక్యరాజ్య సమితి |

ప్రశ్న: మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన అంతర్జాతీయ సంస్థ ఏది?

## సెక్షను: II

సూచనలు: 1) అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.
2) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు 8×2=16

13 అక్టోబరు వేడిమి అనగానేమి?

14 భారతదేశపు ముఖ్యమైన భౌగోళిక స్వరూపాలేవి?

15 పట్టణీకరణ సమస్యల నివారణకు రెండు సూచనలు ఇవ్వండి?

16 ఈ క్రింద ఇవ్వబడిన ప్రపంచ పటం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.
a) ఏ దేశం అత్యధిక సంఖ్యలో భారతీయ వలసకార్మికులను కలిగి ఉంది?
b) పైన ఇవ్వబడిన దేశాలలో భారతీయులు అధికంగా ఉన్న ఐరోపా దేశం ఏది గుర్తించండి?
(Note: ప్రపంచ పటం తరువాత ఈ ప్రశ్నలు రాయాలి)




17. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత అంతమైన సామ్రాజ్యాలు ఏవి?

18. ఈ క్రింది సంఘటనలను కాలక్రమానుసారం అమర్చండి.
బాబ్రీ మసీదు కూల్చివేత, ఆర్థిక సరళీకరణ, జనతా ప్రభుత్వం, మొదటి సాధారణ ఎన్నికలు.

19 ఈ క్రింది పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.

'భూమి ఎవరికీ కేటాయింపబడి లేదు, ఎవరికీ బహుమతిగా కట్టబెట్టిలేదు. తమ హృదయాలలో దానిని జయించగల సాహసం, దానిని కాపాడుకోగల బలం, దానిని దున్నగల శ్రమ చెయ్యగల ప్రజలకు దేవుడు దానిని ఉద్దేశించాడు... ప్రపంచం ప్రాథమిక హక్కు దానికి శక్తి ఉన్నంతవరకు జీవించటానికి ఉన్న హక్కు. ఈ హక్కు ఆధారంగా బలమైన జాతి తన జనాభాకి తగినట్టు సరిహద్దులను విస్తరించుకుంటుంది!

a) "భూమి ఎవరికీ కేటాయింపబడిలేదు" ..... ఈ మాటలు ఎవరు చెప్పారు?
b) ఈ పేరాలో వక్త ఏ జాతి గురించి మాట్లాడుతున్నాడు?

20 మన పొరుగు దేశాలతో సంబంధాలు మెరుగుపరచడానికి రెండు సూచనలు ఇవ్వండి?

## సెక్షను: III

సూచనలు
1) అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.
2) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు $8 \times 4 = 32$


21 గంగా-సింధు మైదానాలలో జనసాంద్రత అధికంగా ఉండడానికి గల కారణాలేమిటి?

22 "డబ్బు అన్నిరకాల వస్తువులు, సేవలను కొనలేదు" - వివరించండి?

23 లింగవివక్షను నిర్మూలించడానికి పరిష్కార మార్గాలను సూచించండి?

24 ఈ క్రింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయుము.

రేఖాచిత్ర పటం 4 : 2009-10లో బియ్యం, గోధుమల కొనుగోళ్ళలో రేషను దుకాణాల నుంచి కొన్నశాతం.





a) రేషన్ షాపుల ద్వారా ఎంతశాతం మంది బియ్యం కొనుగోలు చేస్తున్నారు.
b) ప్రజా పంపిణీ వ్యవస్థల పనితీరు ఏ రెండు రాష్ట్రాలలో మెరుగ్గా ఉంది?
c) చౌక ధరల దుకాణాల ద్వారా ఆహార ధాన్యాలను అందిస్తున్న ఏకైక ఈశాన్య రాష్ట్రం ఏది?
d) పై గ్రాఫు దేని గురించి తెలియజేస్తున్నది?

25. మే 4 ఉద్యమం గురించి రాయండి?

26 రెండు ప్రపంచ యుద్ధాల కారణాలను క్లుప్తంగా రాయండి? ప్రపంచంలో ఏవైనా దేశాలలో ఈ నాటికీ ఈ అంశాలు ఏమైనా ఉన్నాయా?

27 జపాన్ నియంత్రణలో ఉన్న ప్రాంతాలకు చెందిన మ్యాపు ఆధారంగా ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి?

పటం 1 : 1942లో జపాను నియంత్రణలో ఉన్న ప్రాంతం




a) జపాన్ నియంత్రణలో ఉన్న భూభాగం ఏది?
b) పై పటంలో చూపబడిన ఖండాలు ఏవి?
c) పటంలో చూపబడిన ఖండాలలో ఏ ఖండం జపాన్ నియంత్రణలో లేదు?
d) భారతదేశం జపాన్ నియంత్రణలో ఉందా?

28 దేశాన్ని ఐక్యంగా ఉంచడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్రను ప్రశంసించండి?

## సెక్షను: IV

సూచనలు: 1) అన్ని ప్రశ్నలకు జవాబులు రాయుము.

2) ప్రతి ప్రశ్నకు 8 మార్కులు  5×8=40

(5)

29 అల్ప ఉపాధి అంటే ఏమి అర్థం చేసుకున్నారు? పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి ఒక్కొక్క ఉదాహరణతో వివరించండి?

(లేదా)

వాణిజ్య, పెట్టుబడి విధానాలను సరళీకరించడం వలన ప్రపంచీకరణ ప్రక్రియకు మేలు ఎలా జరిగింది?

31. భారత ప్రజాస్వామ్యాన్ని అత్యవసర పరిస్థితి ఏవిధంగా వెనక్కు తీసుకుపోయింది?

(లేదా)

సాధారణ ప్రజల జీవితాలను దేశవిభజన ఏవిధంగా ప్రభావితం చేసింది? విభజన తరువాత జరిగిన వలసలకు రాజకీయ ప్రతిస్పందనలు ఏమిటి?

కుంటా యి?

32 ఈ క్రింది సమాచారం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.

1980ల నుంచి సంకీర్ణ ప్రభుత్వాలు కొన్ని రాజకీయ పార్టీలు

| నేషనల్ ఫ్రంట్ 1989-1990 | యునైటెడ్ ఫ్రంట్ 1996-1998 | నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ 1998-2004 |
|---|---|---|
| అధికారంలో ఉన్న పార్టీలు<br>జెడి, డిఎంకె, ఎజిపి, టిడిపి జమ్ము & కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ (జెకె ఎన్‌సి) | అధికారంలో ఉన్న పార్టీలు<br>జెకెఎన్‌సి, టిడిపి, టిఎంసి, సిపిఐ, ఎజిపి, డిఎంకె, ఎంజిపి, | అధికారంలో ఉన్న పార్టీలు<br>జెడియు, ఎస్‌ఎడి, ఎఐఎడిఎంకె, జెకెఎన్‌సి, తృణమూల్ కాంగ్రెస్, బిజూ జనతా దళ్, శివసేన |
| మద్దతునిచ్చిన పార్టీలు<br>సిపిఎం, సిపిఐ, బిజెపి | మద్దతునిచ్చిన పార్టీలు<br>సిపిఎం | మద్దతునిచ్చిన పార్టీలు<br>టిడిపి |

ఇది ప్రభుత్వంలో భాగస్వాములైన లేదా మద్దతు ఇచ్చిన అన్ని రాజకీయ పార్టీల జాబితా కాదు. తరచు, అయిదుగురు లేదా అంతకంటే ఎక్కువ ఎంపీలు ఉన్న పార్టీలను పేర్కొన్నాం.

a) పైన ఇవ్వబడిన సమాచారం దేనిని తెలుపుతున్నది?

b) NDA ను విస్తరించి రాయండి? సంకీర్ణ ప్రభుత్వం అనగానేమి?

c) నేషనల్ ఫ్రంట్‌లో భాగస్వామ్యం కలిగిన పార్టీల పేర్లు రాయండి?

d) యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఎంతకాలం అధికారంలో ఉంది?

(లేదా)

ఈ క్రింది పట్టిక ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి

| | |
|---|---|
| 1951 | మొదటి సార్వత్రిక ప్రణాళిక ప్రారంభం |
| 1952, 1957, 1962 | భారత జాతీయ పార్టీ విజయం |
| 1956 | రాష్ట్రాల పునర్విభజన చట్టం |
| 1962 | భారత్ - చైనాల మధ్య యుద్ధం |
| 1965, 1971 | భారత్ - పాక్ మధ్య యుద్ధాలు. |
| 1977 | మొరార్జీ దేశాయ్ భారత ప్రధాని కావడం |

a) మూడు సాధారణ ఎన్నికలలో ఏ పార్టీ ఆధిపత్యం కొనసాగింది?
b) రాష్ట్రాల పునర్విభజన కమిటీ సభ్యుల పేర్లు రాయండి?
c) మొదటి పంచవర్ష ప్రణాళిక కాలమేది? దీని ప్రాధాన్యత ఏమిటి?
d) బంగ్లాదేశ్ విముక్తి కోసం భారతదేశం పాకిస్థాన్‌తో ఏ సం॥లో యుద్ధం చేసింది.

33 ఈ క్రింది అంశాలను భారతదేశ పటంలో గుర్తించండి?

1) మూడు సముద్రాలు కలిసే చోటు
2) హైదరాబాదు సంస్థానానికి రాజధాని ఏది?
3) అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం
4) అత్యధిక అక్షరాస్యతా శాతం కలిగిన రాష్ట్రం.

(లేదా)

1) కృష్ణనది 2) తమిళనాడు రాజధాని 3) బ్రహ్మపుత్ర నది 4) సింధునది.

33 ఈ క్రింది అంశాలను ప్రపంచ పటంలో గుర్తించండి.

1) నానాజాతి సమితి ప్రధానకార్యాలయం ఈ దేశంలో ఉండేది
2) మంచూ చక్రవర్తుల పాలనలో ఉండిన దేశం
3) ఇటలీ చుట్టూ ఆవరించి ఉన్న సముద్రం
4) ఆస్ట్రేలియా సమీపాన గల ద్వీపపు దేశం

(లేదా)

1) భూటాన్
2) ఆస్ట్రియా
3) ఆఫ్ఘనిస్థాన్
4) పారిస్.

బ్లూప్రింట్

బ్లూప్రింట్

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | లక్ష్యాత్మక ప్రశ్నలు | అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు | స్వల్ప సమాధాన ప్రశ్నలు | వ్యాసరూప ప్రశ్నలు | ప్రశ్నల సంఖ్య | మార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | విషయ అవగాహన | | | | | | 40 |
| 2. | పాఠ్యాంశాన్ని చదివి, అర్థం చేసుకుని వ్యాఖ్యానించుట | | | | | | 10 |
| 3. | సమాచార నైపుణ్యం | | | | | | 15 |
| 4. | సమకాలీన అంశాలపై అవగాహన- ప్రతిస్పందన | | | | | | 10 |
| 5. | పట నైపుణ్యం | | | | | | 15 |
| 6. | ప్రశంస- సున్నితత్వం | | | | | | 10 |
| | | 12 | 8 | 8 | 5 | 33 | 100 |
| | | 12×1=12 | 8×2=16 | 8×4=32 | 8×5=40 | | |

30. ఈ క్రింది పేరా చదివి మీ అభిప్రాయాలను తెల్పండి?

a) భారతదేశంలో ప్రతి 100 మంది బాలురకు 103 మంది బాలికలు పుడుతున్నారు. అయితే 0-5 సం॥ల లోపు మరణిస్తున్న పిల్లలలో బాలికలే అత్యధికం. జనాభాలో కూడా స్త్రీల కన్నా పురుషుల సంఖ్య అధికంగా ఉంది.

(లేదా)

b) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 1/3 వ వంతు ఆహార ధాన్యాలను వ్యవసాయదారుల నుండి విక్రయించి వాటిని వివిధ పథకాల కొరకు పంపిణీ చేస్తారు. ఈ ఆహార ధాన్యాలను ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు పంపిణీ చేస్తారు.

సెక్షను: I  Answers (సమాధానములు)  మాదిరి ప్రశ్నాపత్రం-(5)

1 రావి
2 శివాలిక్
3 ఆవాస ప్రాంతం, రెవెన్యూ గ్రామం, మెట్రోపాలిటన్ నగరం, మహానగరం
4 పౌరహక్కుల ఉద్యమం టాయిలెట్ సమస్య
5 పౌర హక్కుల ఉద్యమం
6 గుజరాత్
7 పోలండ్
8 USSR (సోవియట్ యూనియన్) ఏర్పాటు
9 పార్లమెంటరీ విధానం
10 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొట్టమొదటి కాంగ్రెసేతర ముఖ్యమంత్రి- నందమూరి తారక రామారావు
11 ఢిల్లీ చలో - జవహర్‌లాల్ నెహ్రూ. (వాస్తవానికి ఈ నినాదం ఇచ్చినవారు- సుభాష్ చంద్రబోస్)
12 మొదటి ప్రపంచ యుద్ధానంతరం 'నానాజాతి సమితి' ఏర్పాటయింది.

సెక్షను: II

13 ఋతుపవనాలు తిరోగమనం చెందే సమయంలో అధిక ఉష్ణోగ్రత, ఆర్ద్రతల కారణంగా చాలా ఉక్కపోతగా ఉంటుంది. దీనిని 'అక్టోబరు వేడిమి' అంటారు.

14 భారతదేశపు ప్రధాన భౌగోళిక స్వరూపాలు:
1) హిమాలయాలు 2) గంగా - సింధు మైదానాలు 3) ద్వీపకల్ప పీఠభూమి.
4) తీర మైదానాలు 5) థార్ ఎడారి 6) దీవులు

15 ప్రభుత్వం అందించవలసిన కనీస సదుపాయాలు స్వచ్ఛమైన త్రాగునీరు, విద్య, వైద్యం
పారిశుధ్య సదుపాయాలు.

16 a) యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్
b) గ్రేట్ బ్రిటన్

17 ఆస్ట్రో- హంగరీ సామ్రాజ్యం, టర్కీ సామ్రాజ్యం, రష్యా సామ్రాజ్యం మరియు జర్మన్ సామ్రాజ్యం

18 మొదటి సాధారణ ఎన్నికలు (1952)
జనతాపార్టీ అధికారంలోకి రావడం (1977)
ఆర్థిక సరళీకరణ (1991)
బాబ్రీ మసీదు కూల్చివేత (1992)

19 a) హిట్లర్
b) నార్డిక్ జాతి.

20 1) పొరుగు దేశాలతో శాంతిని కొనసాగించాలి
2) పరస్పరం సహకారం అందించాలి
3) ఏ దేశము, పొరుగు దేశపు అంతర్గత విషయాలలో జోక్యం చేసుకోరాదు.
4) చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి.

సెక్షను : III

21 1) గంగా- సింధు మైదానాలు గంగ, సింధు, బ్రహ్మపుత్ర వంటి జీవనదుల వల్ల ఏర్పడ్డాయి.
2) ఈ మైదానాలు ఒండ్రు మృత్తికలచే ఏర్పడ్డాయి. ఇవి చాలా సారవంతమైనవి.
3) భారతదేశం ప్రధానంగా వ్యవసాయ దేశం అయినందున చాలామంది వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు ఇక్కడ స్థిరపడ్డారు.
4) రోడ్లు, నివాసాలు .. నిర్మించడానికి అనుకూలంగా ఉండి ఖర్చు కూడా తక్కువ అవుతుంది.
5) సారవంతమైన మైదానాలు కావడం వల్ల అనేక రకాల పంటలకు ఇవి అనుకూలం
6) జీవనదులు అందించే నీటి పారుదల సదుపాయాల వల్ల మూడు పంటలు పండిస్తారు.
7) ఈ మైదానాలు వ్యవసాయ కూలీలకు సంవత్సరం పొడవునా ఉపాధి కల్పిస్తున్నాయి.
8) పై కారణాల రీత్యా గంగా- సింధు మైదానాలు అధిక జనసాంద్రత కలిగి ఉన్నాయి.

22 1) మంచి ఆరోగ్యాన్ని, కాలుష్య రహిత వాతావరణాన్ని డబ్బుతో కొనలేము.
2) ఉదాహరణకు తలసరి ఆదాయంలో పంజాబ్ ముందంజలో ఉన్నా విద్యను అందించడంలో వెనుకబడి ఉంది.
3) హిమాచల్ ప్రదేశ్ తలసరి ఆదాయం పంజాబ్ కన్నా తక్కువ. కానీ పాఠశాల విద్యలో చాలా ముందంజలో ఉంది.
4) శాంతిని, ప్రజాస్వామ్యాన్ని కొనలేము.

23 1) బాలికలే భవిష్యత్తు వారిని ఎదుగనిద్దాం, చదివిద్దాం
2) తల్లిదండ్రులు బాలికలు అబ్బాయి- అమ్మాయిలను సమానంగా చూడాలి.
3) మహిళలు సాంప్రదాయ పనులకే పరిమితం కాకుండా సాంప్రదాయేతర వృత్తులు చేపట్టేందుకు ప్రోత్సహిద్దాం.
4) మహిళలు చేసే పనులను గౌరవిద్దాం
5) సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

24 a) 29%
b) తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్
c) అస్సాం
d) రేషను దుకాణాల నుంచి బియ్యం, గోధుమలు కొంటున్నవారి శాతాన్ని తెలుపుతుంది.

25 1) మే 4 ఉద్యమం 1919 మే 4న బీజింగ్‌లో ప్రారంభమైంది
2) ఈ ఉద్యమం వర్సైల్స్ సంధికి నిరసనగా జరిగింది.
3) ఇది అన్ని తరాలవారికి జీవం పోసింది.
4) పాత సాంప్రదాయాలపై దాడిచేసి, ఆధునిక విజ్ఞానం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం ద్వారా చైనాను పరిరక్షించాలని పిలుపునిచ్చారు.
5) విదేశీయులను దేశం నుండి తరిమివేయాలని ఉద్యమకారులు పిలుపునిచ్చారు.
6) అసమానతలను తొలగించడం, పేదరికాన్ని తగ్గించడం ఈ ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశం

26 1) దురహంకారపూరిత జాతీయతావాదం, సామ్రాజ్యవాదం, సైనికవాదం, రహస్య కూటములు మొదటి ప్రపంచ యుద్ధానికి గల దీర్ఘకాలిక కారణాలు.

2) ఆస్ట్రియా యువరాజు ఫ్రెడినాండ్ దంపతులను సెర్బియాకు చెందిన ఉన్మాది హత్యచేయడం మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం

3) మొదటి ప్రపంచ యుద్ధానికి కారణమైన దీర్ఘకాలిక సమస్యలతో పాటుగా మరికొన్ని అదనపు కారణాలు రెండవ ప్రపంచ యుద్ధానికి కారణమయ్యాయి.

ఉదా:- వర్సైయిల్స్ సంధి షరతులు.

4) 1939 సెప్టెంబరు 1 న జర్మనీ పోలెండ్ పై దాడిచేయడం రెండవ ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం

27 a) హాంకాంగ్

b) ఆసియా, ఆస్ట్రేలియా

c) ఆస్ట్రేలియా

d) భారతదేశం జపాన్ నియంత్రణలో లేదు.

28 1) భారతదేశం స్వతంత్ర్యానంతరం 550 స్వదేశీ సంస్థానాలకు వాటి భవిష్యత్తు నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ కల్పించారు.

2) సాధారణ ప్రజలు స్వదేశీ సంస్థానాలు కొనసాగరాదని భారతదేశంలో విలీనం కావాలని ఉద్యమం ప్రారంభించారు.

3) కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో దాదాపు అన్ని స్వదేశీ సంస్థానాలు దేశంలో విలీనమయ్యాయి.

4) జునాఘడ్, కాశ్మీరు హైదరాబాదు సంస్థానాలు మాత్రం భారతదేశంలో విలీనం కావడాన్ని తిరస్కరించారు.

5) ఆలస్యంగా జునాగఢ్, కాశ్మీర్ లు భారతదేశంలో విలీనం అయ్యాయి.

6) హైదరాబాదు నిజాం హైదరాబాదు ని ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయాల లేదా పాకిస్థాన్‌లో కలపాలని కోరుకున్నాడు.

7) సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదేశాలతో [illegible] పోలీసు చర్యద్వారా 1949 చివరికి హైదరాబాదు భారతదేశంలో విలీనమయ్యింది.

8) ఈ విధంగా దేశాన్ని సమైక్య పరచడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర ప్రశంసనీయమైనది.

## సెక్షను: IV

29 a) 1) ప్రచ్ఛన్న నిరుద్యోగం అనేది అల్ప ఉపాధిలో ఒకభాగం

2) ప్రచ్ఛన్న నిరుద్యోగంలో ప్రజలు ఉపాధి పొందినట్లు కనబడతారు. వాస్తవానికి వారు నిరుద్యోగులు.

3) దీనినే కనబడని నిరుద్యోగం అని కూడా అంటారు.

4) ఈ పరిస్థితులలో అవసరమైనదానికన్నా ఎక్కువమంది ఈ పనులలో నిమగ్నమై ఉంటారు.

గ్రామీణ ప్రాంతం:- సాధారణంగా ప్రచ్ఛన్న నిరుద్యోగం వ్యవసాయరంగంలో కనబడుతుంది.

ఉదా:- ఒక కుటుంబంలో ఒకే సాగుభూమిని 6 గురు సాగు చేస్తుంటారు. అయితే అందులో ముగ్గురిని తప్పించినా ఉత్పత్తిలో ఏవిధమైన మార్పు ఉండదు.

పట్టణ ప్రాంతం:- పట్టణాలలో ప్రచ్ఛన్న నిరుద్యోగం సేవారంగంలో కనబడుతుంది. (10)

ఉదా:- ఒక కుటుంబంలో కుటుంబ సభ్యులంతా ఒక చిన్న వ్యాపారంలో నిమగ్నమై ఉంటారు. ఈ వ్యాపారాన్ని తక్కువ మందితో నిర్వహించవచ్చు.

29 బి. 1) సరళీకరణ అనగా విదేశీవాణిజ్యం మరియు పెట్టుబడులపై ఉన్న ఆటంకాలను తొలగించడం
2) సరళీకరణ ద్వారా వస్తువులు, సేవలను సులభంగా ఎగుమతి చేయవచ్చు, దిగుమతి కూడా చేసుకోవచ్చు.
3) దేశీయ కంపెనీలు విదేశాలలో కూడా తమ కంపెనీలను ఏర్పాటుచేస్తాయి.
4) దేశీయ, విదేశీ కంపెనీల అనుసంధానాన్ని 'ప్రపంచీకరణ' అంటారు.
5) ప్రపంచీకరణ ప్రక్రియ దేశాల మధ్య సంబంధాలను వేగవంతం చేస్తుంది.
6) ప్రపంచీకరణ ద్వారా దేశాల మధ్య సంస్కృతి సాంప్రదాయాలు విస్తరిస్తాయి.

30 ఎ 1) జనగణన ప్రకారం ప్రతి 100 మంది అబ్బాయిలకు 103 మంది అమ్మాయిలు పుడుతున్నారు.
2) అయితే 0-5 సంవత్సరాలలోపు మరణించే పిల్లలలో బాలికల సంఖ్య ఎక్కువగా ఉంది.
3) పై కారణం చేత 2011 జనగణన ప్రకారం స్త్రీ పురుష నిష్పత్తి 940:1000

లింగ నిష్పత్తి తగ్గడానికి కారణాలు:-
1) చాలామంది తమ వంశవృద్ధికి మగ సంతానం కావాలని వాంఛించడం
2) నిరక్షరాస్యులైన తల్లిదండ్రులకు బాలికల ప్రాధాన్యత గురించి అవగాహన లేకపోవడం
3) సంపన్న కుటుంబాలు, విద్యావంతులు సైతం మగ సంతానానికి ప్రాధాన్యత ఇవ్వడం.
4) పురుషాధిక్యత, మరియు పేదరికం కూడా అల్ప లింగనిష్పత్తికి కారణాలే.

30 బి. 1) ఆహార భద్రత అనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి బాధ్యత.
2) రేషను షాపుల ద్వారా తక్కువ ఆదాయ వర్గాలవారికి ఆహారధాన్యాలను సరఫరా చేస్తారు.
~~3) ✗ అల్ప ఆదాయ వర్గాలవారికి ప్రజాపంపిణీ వ్యవస్థ ఆహార భద్రతను కల్పిస్తుంది. ✗~~
3) ప్రజా పంపిణీ వ్యవస్థ అల్ప ఆదాయ వర్గాల వారికి ఆహారభద్రత కల్పిస్తుంది.
4) ప్రజలకు ఆహారాన్ని అందించడానికి రేషను షాపులు చాలా ముఖ్యమైనవి.
5) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో ప్రజాపంపిణీ వ్యవస్థ చక్కగా నిర్వహించబడుతుంది.
6) అయితే పర్వత ప్రాంతాలలో ప్రజాపంపిణీ వ్యవస్థ అంత ప్రభావవంతంగా లేదు.
7) ఇప్పటికీ అధికశాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు.
8) ఏదైనప్పటికీ ప్రజలకు ఆహార భద్రత కల్పించడంలో ప్రజాపంపిణీ వ్యవస్థ కీలకమైనది.


31 ఎ. 1) క్రీ.శ. 1975 జూన్ 25న భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 'అత్యవసర పరిస్థితి' విధించారు.
2) అత్యవసర పరిస్థితి సమయంలో ప్రజలకు ఇవ్వబడిన ప్రాథమిక హక్కులు రద్దు చేయబడతాయి.
3) పత్రికలపై ఆంక్షలు విధించబడతాయి.
4) సాధారణ ఎన్నికలు వాయిదా పడ్డాయి.
5) ప్రతిపక్ష పార్టీ నాయకులను అరెస్టు చేశారు.
6) అభివృద్ధి కార్యక్రమాలు రద్దు చేయబడ్డాయి.
7) పై కారణాల చేత భారత ప్రజాస్వామ్యాన్ని అత్యవసర పరిస్థితి వెనక్కి తీసుకుపోయింది అని చెప్పవచ్చు.

31 1) ప్రత్యేక దేశం పాకిస్థాన్ ఏర్పాటు ప్రజలలో బాధాకరమైన పరిస్థితులకు కారణమైంది.
ఐ 2) కొత్తగా ఏర్పాటు చేసిన సరిహద్దులలో ఒకవైపు అత్యధికంగా హిందువులు ఉంటే మరొక
వైపు ముస్లింలు ఉన్నారు. వారు అభద్రతకు ~~గురయ్యా~~ లోనయ్యారు.
3) సుమారు 1 కోటి 50 లక్షల మంది స్థానభ్రంశం చెందారు.
4) 2 నుండి 5 లక్షల మంది మరణించారు.
5) మతపరమైన ఘర్షణలు పెరిగాయి.
6) గాంధీజీ, నెహ్రూల చొరవతో కాంగ్రెస్ పార్టీ 'అల్ప సంఖ్యాకుల హక్కులపై తీర్మానం
చేసింది
7) ఆ తీర్మానం "భారతదేశం వివిధ మతాలు, జాతుల నిలయం' అని చెప్పింది
8) చాలామంది బంధువులు, స్నేహితులు స్థానభ్రంశం చెందడం ప్రజలను చాలా బాధపెట్టింది.

32 అ a) పై గ్రాఫు వివిధ సంకీర్ణ ప్రభుత్వాలను గురించి తెలుపుతున్నది. అవి 1989, 1986, 1998 లలో ఏర్పడ్డాయి.
b) జాతీయ ప్రజాస్వామ్య కూటమి.
c) జనతాదళ్, డి.ఎం.కె, టి.డి.పి, ఎ.జి.పి, జమ్మూకాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్
d) యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వ కాలపరిమితి 2 సంవత్సరాలు (1996-1998)

32 ఆ 1) 3 సాధారణ ఎన్నికలలోను భారత జాతీయ కాంగ్రెసు ఆధిపత్యం వహించింది
2) రాష్ట్రాల పునర్విభజన కమిటీ సభ్యులు - ఫజల్ అలీ, K.M. ఫణిక్కర్, H.N. కుంజ్రు.
3) 1951-56, ఈ ప్రణాళిక ప్రధానలక్ష్యం వ్యవసాయరంగవృద్ధి.
4) 1971.

31 భారతదేశ పటం (12)




33 ప్రపంచపటం

